“మానవుల శరీరంలో ప్రతి కీలు కొరకు, సూర్యుడు ఉదయించే దినాలలోని ప్రతి దినమూ, ఒక దానము (చేయవలసి) ఉంది

అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు. "మనిషిలోని ప్రతి కీలుపై ఒక దానం (సదఖా) ఉంది. సూర్యుడు ఉదయించే
ప్రతి రోజు, ఇద్దరు వ్యక్తుల మధ్య న్యాయం చేయడం ఒక దానం. ఒక వ్యక్తి తన వాహనంపై ఎక్కడానికి సహాయం చేయడం, లేదా అతని సామాను దానిపై ఎక్కించడంలో సహాయం చేయడం ఒక
దానం. మంచి మాట ఒక దానం. నమాజ్ కోసం నీవు వేసే ప్రతి అడుగు ఒక దానం. మరియు దారిలో ఉన్న హాని కలిగించే వస్తువును తొలగించడం కూడా ఒక దానం." [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, యుక్తవయస్సుకు చేరుకున్న ప్రతి ముస్లిం తన శ్రేయస్సు కొరకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు స్వచ్ఛందంగా కృతజ్ఞతలు తెలుపుతూ తన ఎముకలలోని కీళ్ల సంఖ్యకు బదులు ప్రతిరోజూ ఒక్కో కీలుకు ఒక దానం ఇవ్వాలని వివరించారు; ఎందుకంటే ఆయన తన ఎముకలను ముడుచుకునేలా మరియు విస్తరించగలిగేలా కీళ్ళుగా చేసాడు గనుక. మరియు ఈ దానము మంచి పనులు చేయడం వల్ల పూర్తి అవుతుంది; ఇది ధనాన్ని దానంగా ఇవ్వడంపై ఆధారపడి ఉండదు; మంచిపనులు అంటే ఉదాహరణకు: ఇద్దరు వ్యక్తుల మధ్య, లేక రెండు వర్గాల మధ్య న్యాయం చేయడం, వారి మధ్య సయోధ్య కుదర్చడం – అది దానం అవుతుంది. తన వాహనం పైకి ఎక్కలేని వ్యక్తిని, అతడి వాహనం పైకి చేర్చుట, లేక అతని ప్రయాణ సామాగ్రిని ఎత్తి వాహనంపై పెట్టుట వంటివి కూడా దానంగా పరిగణించబడతాయి. ఒక మంచి మాట, అల్లాహ్ యొక్క స్మరణలో ఒక స్మరణ వాక్యమును పలుకుట, దుఆ చేయుట, మరియు సలాం చేయుట – మొదలైనవన్నీ దానములే. అలాగే సలాహ్ (నమాజు) ఆచరించుట కొరకు నీవు వేసే ప్రతి అడుగు కూడా ఒక దానమే అవుతుంది. ఇంకా మార్గము నుండి ప్రమాదకరమైన మరియు హానికరమైన వస్తువులను తొలగించడం కూడా దానమే.

https://sunnah.global/hadeeth/te/show/66527